


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

ఆదివారం 02 నవంబర్ 2025 పేజీలు 06


## అంతరాష్ట్ర మోసగాళ్ల ముఠ అరెస్ట్

**- అమ్మాయిల ఫోటోలు చూపిస్తూ లివింగ్ రిలేషన్షిప్ అంటూ మోసం - మోసం చేసిన డబ్బులతో ఖరీదైన మొబైల్ ఫోన్, బైకు కొనుగోలు - ముఠాలో మరికొందరి సభ్యుల పాత్ర పై దర్యాప్తు - నకిలీ క్షుద్ర పూజలు చేస్తూ సమస్యలను దూరం చేస్తామని మోసం - ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**



2లో

## రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలి

- 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగింది
- మొదట కేటగిరి "ఏ " జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవడం జరుగుతుంది
- రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల ఓటర్లను నిర్ధారించడం జరిగింది
- మిగిలిన 12 లక్షల ఓటర్ల నిర్ధారణ త్వరగా పూర్తి చేయాలి
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ( మిగితా..2లో )

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్**







**ఖానాపూర్,సూర్య మేజర్ న్యూస్ :** ఖానాపూర్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో శనివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అన్నారు. రైతులు తమ పంటను ప్రభుత్వానికే అమ్మాలని సూచించారు. నిర్ణిత సమయానికి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ, రైతులకు వరి ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు కలుగకూడదని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే, చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వరి ధాన్యం శుభ్రపరిచే యంత్రాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో రమాకాంత్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అటవీ పందుల అరాచకం


**పెంచికల్పేట్ , సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని మొన్నటి వరకు ముంతా తుపాను రైతు లను ముంచుతే అది పోగానే అటవీ అడవిపందుల బెడద పొవట్లేదు అని రైతులు వాపోతున్నారు. వాటి కట్టడికి మైకులు పెట్టి శబ్దాలు చేసిన వాటిని నిల్వరించ లేకపోతున్నామంటున్నారు. శుక్రవారం రాత్రి మోట్లగూడ గ్రామంలోనీ పలు చేనులలో పందుల గుంపు బీవత్సవంతో చేతికి వచ్చే టైంకి నాశనం చేయడం రైతులను తీవ్ర నిరాశకు గురి చేస్తుందంటున్నారు. అటవీ శాఖ అధికారులు రైతుల బాధను అర్థం చేసుకొని వాటిని నివరించి పంట నష్టం ఇవ్వాలని కోరుతున్నారు.



## విద్యార్థులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి**


**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో మండల విద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాలు, విద్యార్థిని, విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రాథమిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. యు - డైస్ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, పాఠశాలలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లిలో రెండవ వరోజు ఉద్రిక్తతల మధ్య

# కొనసాగిన కూల్చి వేతలు






**- పెట్రోల్ పోసుకొని తండ్రీ, కొడుకుల ఆత్మహత్యాయత్నం**

**బెల్లంపల్లి, నవంబర్ 01, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి మున్సిపాలిటీ చేపట్టిన రోడ్డు విస్థరణ పనుల్లో బాగంగా రెండవ రోజు ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న కోళ్ల దుకాణలు, పండ్ల దుకాణలు, టేలాలను జేసీబీ లతో కూల్చివేశారు. ఎండీ గౌస్, అతని కొడుకు ఇమ్రాన్ లు తమ దుకానాలు కూల్చవద్దని పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వెంటనే గమనించిన వన్ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు అక్కడికి చేరుకొని వారిని నివారించారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. కొద్ది సేపు ఉద్రిక్తత ఏర్పడటంతో బెల్లంపల్లి ఏఆర్ పోలిస్ హెడ్ క్వార్టర్స్ నుంచి ప్రత్యేక పోలీసులను రప్పించి భారీ పోలీస్ బందోబస్త్ నిర్వహించారు. కాగా రోడ్డు విస్తరణ కూల్చివేతలను బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ పరిశీలించారు. ( మిగితా..2లో )

# రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలి

**- 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగింది - మొదట కేటగిరి "ఏ " జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవడం జరుగుతుంది - రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల ఓటర్లను నిర్ధారించడం జరిగింది - మిగిలిన 12 లక్షల ఓటర్ల నిర్ధారణ త్వరగా పూర్తి చేయాలి - రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని, కేటగిరీ "ఏ"లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ " బి " లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ "సి"లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ "డి" లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. మొదట కేటగిరి "ఏ " జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల ఓటర్లను నిర్ధారించడం జరిగిందని, మిగిలిన 12 లక్షల ఓటర్ల నిర్ధారణ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కేటగిరి "సి ", క్యాటగిరి "డి "లలోని ఓటర్లను కేటగిరి "ఏ" కు మ్యాపింగ్ చేసే ప్రక్రియను మెరుగుపరచాలని తెలిపారు.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ బిఎల్ఓ లు, బిఎల్ ఓ సూపర్ వైజర్ల ద్వారా కేటగిరి "ఏ"ఓటరు జాబితాను బిఎల్ఓ యాప్ ద్వారా నిర్ధారించి కేటగిరి " సి ","డి 'లను కేటగిరి "ఏ"కు అనుసంధానం చేయడం జరుగుతుందని, ఈ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, మంచిర్యాల రాజస్వ మండలాధికారి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తలదించుకున్న ప్రతివారు తప్పు చేసినట్లు కాదు

### : ఎస్సై గొల్లపల్లి అనూష



**జన్నారం, నవంబర్ 01, సూర్య మేజర్ న్యూస్ :** తలదించుకున్న ప్రతివారు తప్పు చేసినట్లు కాదని తగ్గిన ప్రతి వారు చేతగాని వారు కాదని కొన్నిసార్లు నెగ్గడం కంటే తగ్గడం వల్లే మంచి జరుగుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష అన్నారు. శనివారం ఆమే సూర్య మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ సంతృప్తితో ఉన్న వారికి పేదరికం సైతం ఆనందాన్ని ఇస్తుందని,అసంతృప్తితో ఉన్నవారికి ఐశ్వర్యం సైతం దుఃఖాన్ని ఇస్తుందని అన్నారు. ఆలోచించే కోణం మారనంత వరకు జీవితంలో మార్పు మాత్రం ఎలా సాధ్యమని, పరిస్థితులను బట్టి ఆలోచనలు మారడం తప్పు కాదు కానీ వ్యక్తిత్వం, విలువలు మాత్రం మారకూడదన్నారు. అన్ని విషయాల గురించి తెలుసుకునేలా చేసేది జ్ఞానం, వేటిని గుర్తుంచుకోవాలి, వేటిని వదిలివేయాలో తెలిపేది వివేకమని, వివేకం లేని జ్ఞానం వ్యర్థమని అన్నారు. మంచి ఆలోచనతో ఏ పని తలపెట్టిన ఫలితం మంచిగా ఉంటుందని,ప్రతి బాధకు ఒక సంతోషం ఉంటుందని, ప్రతి తప్పుకు సరిదిద్దుకునే ఒక అవకాశం ఉంటుందని అన్నారు.అదేవిధంగా స్వయంకృషితో ఎదిగిన మనిషికి అదృష్టంతో పని ఉండదని ఎస్ఐ అనూష అన్నారు.

## అంతరాష్ట్ర మోసగాళ్ల మూఠ అరెస్ట్

**- అమ్మాయిల ఫోటోలు చూపిస్తూ లివింగ్ రిలేషన్షిప్ అంటూ మోసం- మోసం చేసిన డబ్బులతో ఖరీదైన మొబైల్ ఫోన్, బైకు కొనుగోలు- ముఠాలో మరికొందరి సభ్యుల పాత్ర పై దర్యాప్తు- నకిలీ క్షుద్ర పూజలు చేస్తూ సమస్యలను దూరం చేస్తామని మోసం- ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**

ఆదిలాబాద్,నవంబర్ 1, సూర్య మేజర్ న్యూస్: స్థానిక ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి మాట్లాడుతూ, రెండు రోజుల క్రితం ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో రిమాండ్ చేయబడిన ఏ1)మాలోత్ మంజి ఏ2)భూక్యా గణేష్ ఏ3)రూపావత్ శ్రవణ్ కుమార్ ఏ4)మైనర్ బాలుడు అంతర్రాష్ట్ర మోసగాళ్ళ ముఠా సభ్యుల దర్యాప్తునందు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయని తెలిపినారు మోసగాళ్లు అమ్మాయిల గొంతు మార్చి ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో బాధితులు లక్ష్మీకాంత వద్ద 8 లక్షల రూపాయలు మోసం చేస్తే కేసు నమోదు చేసే విచారణ చేపట్టడం జరిగింది.విచారణలో బయటపడ్డ నిజాలు నిజాంపేట్ మెదక్ జిల్లా నందు సంతోష్ వద్ద నుండి 48000 అమ్మాయిల గొంతుతో మోసం చేయడం జరిగింది. సిఆర్ 65/2025, 318 (4) బి ఎన్ ఎస్, సెక్షన్ 66-డి ఐటీ యాక్ట్.అదేవిధంగా నిందితులు మోసపూరితమైన మాయ మాటలతో అమ్మాయిల పేరుతో కామారెడ్డి జిల్లా లింగంపేట నందు రాములు అనే వ్యక్తి దగ్గర నుండి ఒక లక్ష ఎనిమిది వేల రూపాయలను మోసం చేయడం జరిగింది. క్రెడిట్ 90/2025 యూ/సెక్షన్ 318 (4) బి ఎన్ ఎస్ & సెక్షన్ 66 (సి) ఐటీ యాక్ట్.కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నందు మాయమాటలతో ఒకరిని మోసం చేయడం జరిగింది. ఫ్లిప్ కార్ట్ నందు కొనుగోలు చేసిన వస్తువులతో ఆన్లైన్ నందు సమస్యలు పరిష్కరిస్తాం అని వీడియో కాల్ ద్వారా మంత్ర గాని వేషధారణలో పశువుల ఎముకలతో ఆన్లైన్ నందు నకిలీ క్షుద్ర పూజలు చేస్తూ పలువురు ని మోసం చేయడం జరిగిందని తెలిపారు.ఆన్లైన్ నందు అమ్మాయిల ఫోటోలతో మ్యారేజ్ బ్యూరో అంటూ సహజీవనం పేరుతో పలువురుని మోసం చేయడం జరిగిందని తెలిపారు.మోసం చేసిన డబ్బులతో జల్సాలకు అలవాటు పడి ఖరీదైన ఐఫోన్ మరియు బైక్ లను కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఒకటో పట్టణ సిఐ బి సునీల్ కుమార్, డబ్ల్యూపీఎస్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ఐటి కోర్ ఎస్సై గోపికృష్ణ, ఎస్సై రమ్య, ఏఎస్ఐ గోకుల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## బెల్లంపల్లిలో రెండవ వరోజు ఉద్రిక్తతల మధ్య కొనసాగిన కూల్చి వేతలు

### - పెట్రోల్ పోసుకొని తండ్రీ, కొడుకుల ఆత్మహత్యాయత్నం.

మొదటి పేజీ తరువాయి...

చిరు వ్యాపారస్తుల రాస్తారోఖో...





తమ దుకాణాలు కూల్చవద్దని కొందరు చిరు వ్యాపారులు ప్రధాన రహదారిపై రాస్తారోఖో చేశారు. తమకు న్యాయం చేయాలనీ, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. పోలీసులు వారికి నచ్చజెప్పారు. మున్సిపల్ కమిషనర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. వ్యాపారస్తులు కూల్చివేతలు ఆపాలంటూ పెట్రోల్ పోసుకొని తండ్రి, కొడుకులు ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. ఇద్దరిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. చిరు వ్యాపారస్తులుమాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా జీవనోపాధి కోసం షాపులు, షెడ్లను ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. కూల్చివేతలు ఆపాలంటూ తాము హైకోర్టును ఆశ్రయించామని అన్నారు. హైకోర్ట్ ఆర్డర్ ఇచ్చినా మున్సిపల్ అధికారులు కూల్చివేతలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమను ఆదుకోవాలని అధికారులను చిరు వ్యాపారులు వేడుకున్నారు. అంతే కాకుండా పట్టణంలో చాలాకాలంగా ఎస్సీ కమ్యూనిటీ హాలు ప్రక్కన ప్రధాన డ్రైన్ ను ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కొందరు వ్యక్తులు కట్టిన ఆక్రమణలను కూడా జేసీబీలతో మున్సిపల్ సిబ్బంది కూల్చి వేశారు. ప్రధాన కాలువ ప్రక్కన ఉన్న ఆక్రమణలను హైడ్రా నిబంధనల ప్రకారం కూల్చి వేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

### రోడ్డు వెడల్పులో నిరాశ్రాయులైన వారికి పునరావాసం

### - మున్సిపల్ కమీషనర్ తన్నీరు రమేష్

బెల్లంపల్లి పట్టణంలో పాలిటిక్స్ ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి కాంటా చౌరస్తా వరకు రోడ్డు విస్తరణలో భాగంగా నిరాశ్రయులైన వారికి పునరావాస సౌకర్యాలు కల్పిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ తెలిపారు. పట్టణ అభివృద్ధి పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభా వాహనాల రద్దీ దృష్ట్యా ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యను నివారించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం భాగంగా రోడ్డు విస్తరణలో షాపులు, టేలాలు ,తోపుడు బండ్లు, కోళ్ల అమ్మకం దారులను గుర్తించి వారికీ కాంటా ఏరియాలోని సింగరేణి పాత సీఎస్పీకి చెందిన రెండెకరాల స్థలంలో పునరావాసం కల్పిస్తామని కమిషనర్ పేర్కొన్నారు. ఇక్కడ వారు అమ్మకాలు తాత్కాలీకంగా చేసుకునేందుకు తగు సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని ఎవరు ఆందోళన చెందవద్దని కమిషనర్ కోరారు. ప్రజలు, వ్యాపారులు, చిరు వ్యాపారులు పట్టణ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ పట్టణ అభివృద్ధి కి ప్రజలు సహకరించాలని వారు కోరారు.


## కొనుగోలు కేంద్రాలలో

### పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్

**ఆసిఫాబాద్, నవంబర్ 1, సూర్య మేజర్ న్యూస్ :**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ అన్నారు. శనివారం జిల్లాలోని దహేగాం మండలం కల్వాడా, కొంచవెల్లి, చంద్రపెల్లి, గెర్రె, ఒడ్డుగూడ, లాగ్గాం, దహేగాం, పెంచికల్ పేట మండలం ఎల్లూరు, కొండపల్లి, పెంచికల్ పేట గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వానాకాలం వరి ధాన్యం కొనుగోలు కొరకు 40 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించాలని, కొనుగోలు కేంద్రాలను ఎత్తు ప్రదేశాలలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. రైతులకు త్రాగునీరు, నీడ ఇతర మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## హరీశ్‌రావును పరామర్శించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు

**సిరికొండ, నవంబర్ 1 సూర్య మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తండ్రి సత్యనారాయణరావు ఇటీవల మృతి చెందిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి శనివారం హరీశ్‌రావును పరామర్శించారు. హైదరాబాద్‌లోని హరీశ్‌రావు నివాసానికి వెళ్లిన ఆమె సత్యనారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం హరీశ్‌రావు కుటుంబ సభ్యులను పరామర్శించి సాంత్వన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుంరం ఈశ్వరీ బాయి, బీఆర్ఎస్ నాయకులు సర్వే సోంబాయి, పెందూర్ లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## నేడు పవర్ కట్

**మామడ, నవంబర్ 02, సూర్య మేజర్ న్యూస్**

మామడ మండలంలోని, మామడ, పొన్కల్, చింతల్, చందా సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుం దని ఏఈ బాలయ్య తెలిపారు. చెట్ల కొమ్మల తొలగించే పనుల కారణంగా ఉ.8 గంటల నుంచి మ. 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ నున్నట్లు ఆయన పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.




## డిగ్రీ కళాశాలలో విస్తృతోపన్యాస కార్యక్రమము

**కాగజ్నగర్, నవంబర్ 1, సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల కాగజ్‌నగర్‌లో ఈ రోజు శనివారం వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈరోజు విస్తృతోపన్యాసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ సైన్స్ కళాశాల అదిలాబాద్ వృక్షశాస్త్ర




అధ్యాపకులు డాక్టర్ పి. శ్రీనివాస్ మార్కాంసియా థాలస్ నిర్మాణము ప్రత్యుత్పత్తి జీవిత చక్రముల గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ ఇలాంటి విస్తృతో పన్యసాల వలన విద్యార్థులకు నూతన అనుభవాలు ఎదురవుతాయని అదే విధంగా కొత్త అధ్యాపకులు బోధించడం వలన ఆసక్తిగా వింటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వి. దేవేందర్ రెడ్డి, నర్సింగరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలి
### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, నవంబర్ 1,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి అవకాశాలను యువత పూర్తిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. శనివారం ఆదిలాబాద్‌లోని టిటిడిసి భవనంలో నిర్వహించిన ఇందిరమ్మ సెంట్రింగ్ యూనిట్ ట్రైనింగ్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న



నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నాయని పేర్కొన్నారు. శిక్షణ పొందిన యువత నేర్చుకున్న నైపుణ్యాలను ఉపయోగించుకుని స్వయం ఉపాధి సాధించాలని సూచించారు. నిర్మాణ రంగంలో నైపుణ్యం కలిగిన కార్మికులను తీర్చిదిద్దడంలో ఈ శిక్షణ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. కష్టపడి నేర్చుకుంటే ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు తప్పక లభిస్తాయని, జిల్లాలో ఇలాంటి మరిన్ని శిక్షణా కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా మాట్లాడుతూ, శిక్షణ యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తోందని, మహిళలు కూడా ఈ రంగంలో ముందుకు రావాలని సూచించరు అనంతరం శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు



కలెక్టర్ సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ డిపిఎం, ఎపిఎం, న్యాక్ ఏడి స్వప్న రాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మొబైల్ ట్రేస్ చేసి యజమానికి అప్పగింత

**వాంకిడి, నవంబర్ 1, సూర్య మేజర్ న్యూస్**

మండల ఖమన గ్రామానికి చెందిన కిష్టయ్యకు చెందిన ఒప్పో మొబైల్ ఇటీవల వాంకిడి మార్కెట్ ప్రాంతంలో పోయింది. ఈ విషయంపై బాధితుడు వాంకిడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు సీఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్‌ను ట్రేస్ చేసి యజమానికి తిరిగి అప్పగించారు. ఈ సందర్భంగా వాంకిడి ఎస్ఐ మహేందర్ మాట్లాడుతూ మొబైల్ పోయిన లేదా దొంగిలించబడిన సందర్భంలో బాధితులు తక్షణమే సీఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. దీంతో మొబైల్ ట్రేస్ అవ్వడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని తెలిపారు. మొబైల్ ట్రేసింగ్‌లో ప్రతిభ కనబరిచిన పోలీస్ కానిస్టేబుల్ నయీంను ఎస్ఐ మహేందర్ అభినందించారు.

## ఆన్లైన్ మోసాలకు బలి కావద్దు-షీ టీం ఇంచార్జి సీఐ నరేష్

**మంచిర్యాల టౌన్, నవంబర్ 1, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల ఐటిఐ కళాశాల విద్యార్థులకు షీ టీం శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు.అందులో భాగంగా షీ టీం ఇంచార్జి సీఐ నరేష్ మాట్లాడుతూ మహిళల భద్రత,ఆన్లైన్ మోసాలు,యాంటీ డ్రగ్స్,ఎవరైనా చెడు గా మాట్లాడిన పోలీస్ ల కు ఫిర్యాదు చేయాలని కోరారు.వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్,ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో




కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసినవారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్ గురవుతు న్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని కోరారు. ఎవరైనా ఆన్లైన్ మోసాల కు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని అన్నారు. సోషల్ మీడియా ప్రభావం వలన జరిగే ఇన్సిడెన్స్ గురించి,తల్లి దండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలిపారు. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ సీఐ సత్య నారాయణ ట్రాఫిక్ రూల్స్ వివరించారు. షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి, సభ్యులు శ్రవణ్, జ్యోతి, శ్రీలత, భరోసా కో ఆర్డినెటర్ విజయ, ఎఎన్ఎం ప్రమీల, కాలేజి ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### సింగరేణి ఉద్యోగులు వారికి కేటాయించిన
## క్వార్టర్ల లోనే నివాసం ఉండాలి

**రెబ్బెన, నవంబర్ 01, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి ఉద్యోగులకు కేటాయించిన క్వార్టర్ల లో ఉద్యోగి కుటుంబం మాత్రమే నివాసం ఉండాలి కానీ అద్దెకు ఇవ్వకూడదని పర్సనల్ డిపార్ట్మెం ట్‌హెచ్ఓడి మండల శ్రీనివాస్ అన్నారు. శనివారం గోలేటిలోని జిఎం కార్యాలయంలో ఉద్యోగులకు నివాస క్వార్టర్‌ల కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇటీవలే బెల్లంపల్లి ఏరియా కు బదిలీ పై వచ్చిన, నూతనంగా విధుల్లో చేరిన ఉద్యోగులకు కౌన్సెలింగ్‌లో ఎంపిక చేసుకున్న నివాస క్వార్టర్‌లను




కేటాయించారు. క్వార్టర్ ను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ డిపార్ట్మెంట్ ఇంచార్జి రాజేంద్రప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ అర్చన తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను సకాలంలో నిర్మించుకోవాలి
### - ఎంపీడీవో ఇంతియాజ్

**గుడిహత్నూర్ నవంబర్ 1 మేజర్ సూర్య న్యూస్:** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు సకాలంలో ఇండ్లు నిర్మించుకోవాలని ఎంపీడీవో మహమ్మద్ ఇంతియాజ్ అన్నారు.శనివారం మండలంలోని మచ్చాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి మార్కౌట్ వేసిన తీరును పరిశీలించి అనంతరం వారికి ఇంటి మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు నాణ్యతతో కూడిన ఇంటిని నిర్మించుకోవాలన్నారు.ఇంటి బిల్లుల కోసం ఎవరికి కూడా ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. బిల్లుల కోసం ఎవరైనా డబ్బులు అడిగితే తనను సంప్రదించాలన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటిని మంజూరు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మానిక్ ప్రభు, హౌసింగ్ ఏఈ సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య
### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఖానాపూర్, నవంబర్ 1, సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో గల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఆస్ట్రోనామీ ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేతో కలిసి ఆస్ట్రోనామీ ల్యాబ్ ను,



రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ల్యాబ్ లో గల వస్తువులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే విద్యార్థులందరికీ మంచి విద్య అందుతుందని అన్నారు. మస్కాపూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల పరీక్ష ఫలితాలతో పాటు, అన్ని రంగాలలో ముందు నిలవడం సంతోషకరమైన విషయమని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించేలా జిల్లాలో పలు పాఠశాలల్లో ఆస్ట్రానమీ ల్యాబ్ లను ప్రారంభించామని అన్నారు. ఈ



ల్యాబ్ ల ద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల పరిజ్ఞానం పెరుగుతుందని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులను గమనించి, వారి పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో మరింత మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఆ దిశగా సన్నద్ధం చేయాలని వివరించారు. పాఠశాలలో ఆస్ట్రోనామీ ల్యాబ్ ప్రారంభించడంతోపాటు, కంప్యూటర్ ల్యాబ్, అటల్ థింకర్ ల్యాబ్, ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. బాలశక్తి కార్యక్రమం లో భాగంగా విద్యార్థుల్లో ఆరోగ్య సమస్యలు అధిగమించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, సామాజిక పరిజ్ఞానం పెంపొందించేలా వినూత్న కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ, ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఇందుకుగాను అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం కింద మౌలిక సదుపాయాల కల్పన చేపట్టడం జరిగిందని వివరించారు. గత రెండేళ్లలో మస్కాపూర్ పాఠశాలను ఎంతో అభివృద్ధి చేశామని, అదనపు తరగతి గదుల నిర్మాణంతోపాటు మౌలిక సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. మంచి ఫలితాలు సాధించేలా విశేష కృషి చేస్తున్న పాఠశాల విద్యార్థులకు, సిబ్బందికి ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానంలో నిలవాలని తెలిపారు. ఇటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం ఐఐటి మద్రాస్ వారిచే 10 విభాగాల్లో 35 మంది విద్యార్థులు పాలుపంచుకొని, ఉత్తమ ప్రతిభ కనబర్చిన 31 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. పీఎం శ్రీ కింద మంజూరైన 50 వేల రూపాయలతో సమకూర్చిన ఆట వస్తువుల కిట్లను పంపిణీ చేశారు. పలువురు విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీఈవో భోజన్న, తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో రమాకాంత్, మార్కెట్ చైర్మన్ పడిగల భూషణ్, అబ్దుల్ మజీద్, తోట సత్యం, దయానంద్, రాజుర సత్యం, కావాలి సంతోష్, నిమ్మల రమేష్, అంకం రాజేందర్, తదితర నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భగీరథ పైప్ లీక్,. వృధా అవుతున్న నీరు

**నస్పూర్, నవంబర్ 1, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ సింగరేణి గార్డెన్ సమీపంలో భగీరథ పైపులైను పగిలి, ప్రతిరోజు రోడ్డు మీదికి భారీగా నీళ్లు వస్తుండడంతో, వాహ నదారులకు చాలా ఇబ్బంది కలుగు తుంది. పైపు పగిలి నెల కావస్తున్న సంబంధిత అధికారులు పట్టించు కోవడలేదని, వాహనదారులు, బాట సారులు అంటు న్నారు.



# క్షుద్ర పూజల కలకలం

**మందమర్రి, నవంబర్ 1, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలోని పాలచెట్టు ప్రాంతంలో డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో క్షుద్రపూజలు కలకలం రేపాయి. శుక్రవారం రాత్రి జరిగిన ఈ సంఘటన స్థానికులను భయభ్రాంతులకు గురి చేసింది. వివరాల్లోకి వెళితే స్థానిక డబుల్ బెడ్ రూమ్ లలో 6 బ్లాక్, 23 నంబరు గల ఇంటి ముందు గుర్తు తెలియని వ్యక్తులు ముగ్గును వేసి అందులో ఒక నల్లటి బొమ్మను పెట్టి, పసుపు, కుంకుమలతో తంత్రిక పద్ధతిలో క్షుద్రపూజలు పూజలు చేసిన ఆనవాళ్లు లభ్యమయ్యాయి. ఆ ఇంటిలో కూలి పని చేసుకునే మహమ్మద్ అతని బార్య మహమ్మద్ అస్మా, కొడుకుతో కలిసి నివసిస్తున్నారు. శనివారం



ఉదయం లేచి ఇంటిముందు జరిగిన ఘటనను చూసి నివ్వెరపోయిన ఆమె క్షుద్ర పూజలతో ఎలాంటి ఆపద వస్తుందోనని భయాందోళనకు గురై వెంటనే తమ ముస్లిం మత పెద్దలకు తెలుపగా వారు ఇంటికి వచ్చి మస్జిద్ మోల్ సాబ్ తో జాదూ కా తోడ్ కరే చేపట్టారు. స్పేస్ లోకి మనుషులను పంపే రోజులు వచ్చినా.. మూఢనమ్మకాలు, క్షుద్రపూజలు మాత్రం ఇంకా ప్రజలను భయపెడుతూనే ఉన్నాయి. సమాజంలో ఇప్పటికీ ఇలాంటి మూఢనమ్మకాలు కొనసాగే విధంగా ఉన్నాయంటే అది నిరాశాజనకమే. పోలీసులు మూఢనమ్మకాలపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టినప్పటికీ ప్రజల్లో మాత్రం మార్పు రావడం లేదు. పోలీసులు స్పందించి క్షుద్రపూజలు చేసిన వ్యక్తులను గుర్తించాలని స్థానికులు కోరుతున్నారు.

# పాఠశాలలోని వసతులను

## పరిశీలించిన ఎస్.హెచ్.వి.ఆర్ బృందం

**జైపూర్ నవంబర్ 1 సూర్య మేజర్ న్యూస్**

స్వచ్ ఏవం హరిత్ విద్యాలయ్ పురస్కారం కోసం మండలంలోని ఇందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని భౌతిక వసతులను శనివారం నాడు తనిఖీ బృందం పరిశీలించారు. పాఠశాల పరిసరాలలోని పరిశుభ్రతను పచ్చదనాన్ని, విద్యార్థులకు అందుతున్న రక్షిత మంచినీటి సౌకర్యం గూర్చిన




వివరాలను నమోదు చేసుకున్నారు. జాతీయస్థాయిలో ఉత్తమ స్వచ్ఛ పాఠశాలగా ఎంపిక అయితే లక్ష రూపాయల నగదు బహుమతిగా వస్తుందని తనకి బృందం చెన్నూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు హమ్మద్ అబ్దుల్ అమీద్ తెలిపారు. విద్యార్థుల క్రమశిక్షణను, తరగతి గదులను పరిశీలించారు. ఆయనతోపాటుగా మండల విద్యాధికారి బి. శ్రీనివాస్, బృంద సభ్యులు ఎన్ సాయి కృష్ణ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### భీమారం మండలంలో తెలంగాణ రాజ్యాధికార

# పార్టీలో యువకుల భారీగా చేరిక

**జైపూర్( భీమారం) నవంబర్ 1:సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి



రావాలని పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ అన్నారు.శనివారం భీమారం మండల కేంద్రంలో జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొన్ని సామాజిక వర్గాలే రాజకీయాల్లో ఆధిపత్యం చెలాయిస్తున్నాయని, మిగతా వర్గాలు అణగారిన స్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు."ప్రతి పేద, అణగారిన వర్గం హక్కుల కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ కృషి చేస్తోంది. అందరూ చైతన్యవంతమై రాజ్యాధికార సాధన కోసం కట్టుబడి పనిచేయాలి," అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా భీమారం మండలానికి చెందిన పలువురు యువకులు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. వారికి పార్టీ నేతలు కండువా కప్పి ఆహ్వానం పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ, సోషల్ మీడియా కన్వీనర్ మహమ్మద్ లతీఫ్, పాకాల దినకర్, దీపక్, శ్రీపతి సాయికుమార్, పడాల శివతేజ, భీమారం మండల నాయకులు దెబ్బతి శంకర్, తగరం రాజకుమార్, పింగిలి గట్టయ్య, బండి రాజు, కాలువ మధుకర్, సయ్యద్ హకీమ్ పాషా, మీనుగు సతీష్, దండవేన శ్రీకాంత్, మారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అంతట 30 పోలీస్ యాక్ట్ అమలు :ఎస్పీ

**కాగజ్నగర్ ,నవంబర్ 1, సూర్య మేజర్ న్యూస్:**

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల దృష్ట్యా,



ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి నవంబర్ 01 వ తేదీ నుండి నవంబర్ 30 వ తేది వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి/ఎఎస్పీ లేదా ఆపై పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, బహిరంగ సభలు, తదితర ప్రజలు గుమికూడి ఉండేవిధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు.నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసి కోలిపే ఎటువంటి ఆయుధాలు కల్గిఉండరాదని తెలిపారు.ప్రజా జనజీవనానికి ఇబ్బంది, చిరాకు కల్గించేందుకు దారితీసే ఇబ్బందికర ప్రజా సమావేశాలు, జన సమూహం అలాంటివి పూర్తిగా నిషేధం అన్నారు.చట్టపరమైన జారీచేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షార్హులు అవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలన్నారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు. 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎటువంటి అనుమతులు లేని ర్యాలీలు నిర్వహించిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### రామకృష్ణాపూర్ పోలీస్ వారి ఆధ్వర్యంలో

# రోడ్డు భద్రత అవగాహనా సదస్సు

**రామకృష్ణాపూర్, నవంబర్ 01, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి మండలంలోని పులిమడుగు గ్రామ ప్రజలకు ట్రాఫిక్ నియమాలు పాటించేలా ఆ గ్రామ ప్రజలు, వాహనదారులతో, యువకులతో



ప్రతిజ్ఞ చేయించిన రామకృష్ణాపూర్ ఎస్సై. జి రాజశేఖర్. గ్రామంలోని ప్రజలు, యువకులతో "రోడ్డు భద్రత కమిటీ" ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై. జి రాజశేఖర్.



మాట్లాడుతూ రామగుండం కమిషనర్ అఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ.. భాస్కర్ ఉత్తర్వుల ప్రకారం, బెల్లంపల్లి ఏసీపీ. రవికుమార్ పర్యవేక్షణలో, మందమర్రి సీఐ.. శశిదర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం పులిమడుగు గ్రామంలో "రోడ్డు భద్రత అవగాహన" కార్యక్రమం చేపట్టి, గ్రామ ప్రజలకు రోడ్డు మీద వాహనాలు నడిపేటప్పుడు, వాహనాలలో ప్రయాణం చేసే సమయంలో తీసుకోవలిసిన జాగ్రత్తలు, పాటించవలిసిన నియమాల కోసం క్షుణ్ణంగా వివరించి, గ్రామంలోని ముఖ్యమైన వ్యక్తులతో, యువకులను ఒక జట్టుగా చేర్చి కమిటి ఏర్పాటు చేసినమని ఎస్సై తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై జి రాజశేఖర్‌తో పాటుగా గ్రామ విపిఓ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య, జాతీయ రహదారి అధికారి సిబ్బంది పాల్గొన్నారు.

## మంచిర్యాలలో ఎన్‌సీసీ సంస్థాగత శిక్షణా శిబిరం విజయవంతం

**మంచిర్యాల టౌన్, నవంబర్ 1,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో ఎన్‌సీసీ సంస్థాగత శిక్షణా కార్యక్రమం అక్టోబర్ 27 నుండి నవంబర్ 1 వరకు విజయవంతంగా జరిగింది.ఈ శిక్షణను ఎన్‌సీసీ బెటాలియన్ అధికారులు కమాండింగ్ ఆఫీసర్ వి.పీ. సింగ్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అరవింద్ కిచర్ ఆదేశాల మేరకు నిర్వహించారు.శిక్షకులుగా నాయబ్ సుబేదార్ ఇస్రాయిల్ అహ్మద్,హవాల్దార్లు అంజనేయులు, అస్బిర్ సింగ్ ఆదిలాబాద్ బెటాలియన్,ఎ ఎన్ ఓ అయిలయ్య ఐజ్జా కాలేజ్,కేర్‌టేకర్ ఆఫీసర్ లు జాడి మహేశ్ కుమార్, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మంచిర్యాల,రవి కుమార్,ఎం.ఐ.ఎం.ఎస్ డిగ్రీ కాలేజ్ మంచిర్యాల శిక్షణ ఇచ్చారు.ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుండి 11.00 గంటల వరకు డ్రిల్ శిక్షణ, మధ్యాహ్నం 11.30 నుండి 2.30 వరకు ఎన్ సీసీ కి సంబంధించి సాధారణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సి.వి. రామన్ డిగ్రీ కళాశాల,మిమ్స్ డిగ్రీ కళాశాల , ఐజ్జా ఇంజనీరింగ్ కళాశాల, ఎం.వి.ఎన్ డిగ్రీ కళాశాల ల విద్యార్థులు 300 విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## లోక్ అదాలత్ ను సద్వినియోగపరచుకోవాలి

**లక్షెట్టిపేట,నవంబర్1,సూర్య మేజర్ న్యూస్:** ఈనెల 15న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి కాసమల్ల సాయికిరణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పలు రకాల కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. సివిల్ కేసులు , మనీ రికవరీ , యాక్సిడెంట్ కేసులు , చెక్ బౌన్స్ కేసులు , మ్యారేజ్ కేసుల్లో లోక్ అదాలత్‌లో రాజీ పడవచ్చని పేర్కొన్నారు . అన్ని రకాల సివిల్ కేసుల్లో కూడా సంవత్సరాల తరబడి కోర్ట్ ల చుట్టూ తిరిగి మీ విలువైన సమయాన్ని, డబ్బులు వృధా చేసుకోవద్దన్నారు . దీంతో డబ్బు ,సమయం రెండు కూడా ఆదా అవుతాయని,అదేవిధంగా సివిల్ కేసులో చెల్లించినటువంటి కోర్టు ఫీజు తిరిగి ఇవ్వబడుతుందన్నారు.

## టాటా ప్లే కౌశల్ యోజన అవగాహన కార్యక్రమం

**ఖానాపూర్ టౌన్ నవంబర్ 1 సూర్య మేజర్ న్యూస్ :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు టాటా ప్లే కౌశల్ యోజన పై అవగాహన




కల్పించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ మేనేజర్ సుమలత మాట్లాడినారు. టాటాకంపెనీవారు 18నుండి35సంవత్సరాలు వయసు కలిగిన నిరుద్యోగులకు 14 రోజులు శిక్షణ ఇస్తున్నట్లు ఆమె తెలిపినారు. ఈ శిక్షణ 7 రోజులు ఆఫ్లైన్ విధానంలో 7 రోజులు ఆన్లైన్ విధానంలో ఉంటుంది అన్నారు. ఈ శిక్షణలో ఎంపికైన వారికి టాటా సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆనందం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిసంతోష్ రెడ్డి,స్టూడెంట్ కౌన్సిలర్ సత్యనారాయణ, అధ్యాపకులు రవీందర్, శ్రీనివాసరావ్, సుభాష్ తదితరులు ఉన్నారు.

## ఖానాపూర్ బీజేపీ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కి వినతిపత్రం

**ఖానాపూర్ టౌన్ నవంబర్ 1 సూర్య మేజర్ న్యూస్**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పాకిస్థాన్‌కి మద్దతుగా, మన దేశాన్ని కించపరిచేలా మాట్లాడినందుకు దేశ ప్రజలకు, సైనికులకు, సమాజానికి క్షమాపణలు చెప్పాలని, భారతదేశ గౌరవాన్ని, సైనికుల సాహసాలను కించపరిచే విదంగా మాట్లాడిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని శనివారం ఖానాపూర్ బీజేపీ నాయకులు ఖానాపూర్ తహశీల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి నల్ల రవీందర్ రెడ్డి , బీజేపీ మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్,పట్టణ ప్రధాన కార్యదర్శులు దాసరి శ్రీనివాస్ ,కొండవేణి రమేష్ ,బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు పొల్సాని అనీల్ రావు ,ఎనగందుల నారాయణ ,బుర్ర రమేష్ ,ఇనుముల స్వామి తదితరులు పాల్గొన్నారు.




# మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తి.. మర్డర్ చేసిన వ్యక్తితో సమానం

## -మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్




**మందమర్రి, నవంబర్ 1, సూర్య మేజర్ న్యూస్.**

మద్యం సేవించిన వ్యక్తి వాహనం నడిపితే ఆ వ్యక్తి మర్డర్ చేసిన వ్యక్తితో సమానం అని మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ అన్నారు. మందమర్రి పట్టణంలోని యాపల్ ఏరియాలో సింగరేణి, రవాణా, మున్సిపల్, రెవెన్యూ, జాతీయ రహదారి అధికారుల సమన్వయంతో శనివారం నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో పాటల ద్వారా రోడ్డు భద్రత నియమాలను తెలియజేస్తూ, ప్రజల్లో చైతన్యం నింపేలా కళాజాతను నిర్వహించారు. రోడ్డు భద్రత, పిల్లల పట్ల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచిస్తూ, కొడుకును కోల్పోయిన ఒక తల్లి ఆవేదనను డిసిపి ఏ భాస్కర్ తగ్గించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, తల్లిదండ్రులు బాధ్యతగా మైనర్లకు వాహనాలను దూరంగా ఉంచాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్‌లో మాట్లాడటం, సందేశాలు చూడటం తీవ్ర ప్రమాదాలకు దారితీస్తుందని, దీనిని పూర్తిగా నివారించాలని సర్టిఫికేట్) వంటివి ప్రయాణ సమయంలో తప్పకుండా వెంట ఉంచుకోవాలని తెలిపారు. రహదారుల మరమ్మతులు, సైన్ బోర్డుల ఏర్పాటు, బ్లాక్ స్పాట్‌లను సరిదిద్దడం వంటి వాటి కోసం జాతీయ రహదారి,మున్సిపల్,రెవెన్యూ అధికారులతో కలిసి పోలీస్ శాఖ సమన్వయంతో




స్వయంగా రచించి చిత్రీకరించిన పాటను స్క్రీన్ పై ప్రదర్శించగా అక్కడి చూపరుల కంట నుండి నీరు తెప్పించింది. అదేవిధంగా గత రెండు సంవత్సరాలలో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదాల తీవ్రతను గుర్తించాలని అప్పటి ఫోటోలు, వీడియోలతో కూడిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను ప్రజలకు స్క్రీన్ పై చూపించి, ప్రమాదాల పట్ల భయాన్ని, జాగ్రత్తను పెంచారు. ఈ సందర్భంగా డిసిపి భాస్కర్ మాట్లాడుతూ గత రెండేళ్లలో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 17 మంది రోడ్డు ప్రమాదాల ద్వారా మృతి చెందగా, కేవలం యాపల్, అంగడి బజార్ ఏరియాలోని జాతీయ రహదారిపైనే ఈ రెండేళ్లలో ఏడుగురు మరణించారని తెలిపారు. ఈ డేటా ఈ ప్రదేశంలో రోడ్డు ప్రమాదాల తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తోందని, ఈ ప్రమాదాలను తగ్గించాలనే ఉద్దేశంతోనే ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని వివరించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా ఐ.ఎస్.ఐ మార్కు గల హెల్మెట్‌ను ధరించాలని,ఇది తలకు రక్షణ కల్పించి, ప్రాణాలను కాపాడుతుందని,కారులో ప్రయాణించేవారు ముందు సీట్లలోనే కాక, వెనుక సీట్లలో కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్) అత్యంత ప్రమాదకరమని, అటువంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వాహనాలను అతివేగంగా నడపకుండా,రోడ్డుపై సూచించిన నియమిత వేగంతో మాత్రమే ప్రయాణించాలని, రోడ్డు మలుపుల వద్ద,పాఠశాలల వద్ద వేగాన్ని సూచించారు. ఇతర వాహనాలను ఓవర్‌టేక్ చేసే సమయంలో, పక్క రోడ్ల నుండి వచ్చే వాహనాలను గమనిస్తూ, అత్యంత జాగ్రత్తతో, నిబంధనల మేరకు మాత్రమే ఓవర్‌టేక్ చేయాలని,రహదారి చిహ్నాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలలో, ముఖ్యంగా జాతీయ రహదారులపై పోలీస్ శాఖ తరపున నిరంతరం వాహన తనిఖీలు నిర్వహిస్తూ, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించేవారిపై కఠినంగా వ్యవహరిస్తున్నామని, ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ పైన సూచించిన నిబంధనలను తప్పక పాటించాలని, రహదారి భద్రతపై ప్రతి పౌరుడు అవగాహన పెంచుకోవాలని డీసీపీ భాస్కర్ ప్రజలకు దిశానిర్దేశం చేశారు.

### ఫుట్ ఓవర్ బ్రిడ్జికి హామీ

స్థానిక ప్రజల కోరిక మేరకు, యాపల్ అంగడి బజార్ ఏరియాలో త్వరలోనే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి, పోలీస్ శాఖ తరపున కృషి చేస్తామని డిసిపి ప్రజలకు హామీ ఇచ్చారు.

### పోలీసులకు ప్రజల సహకారం అవసరం
### - బెల్లంపల్లి ఏసిపి రవికుమార్

రోడ్డు భద్రత విషయంలో పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ స్పష్టం చేశారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత కాదని, ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. వాహనదారులు, డ్రైవర్లు, విద్యార్థులకు నిరంతరం అవగాహన సదస్సులు, కళాజాతలు నిర్వహిస్తూ చైతన్యం కల్పిస్తున్నామని, డ్రైవింగ్ లైసెన్స్, వాహన ధృవ పత్రాలు (ఆర్ సి, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఏసిపి తెలిపారు.

### సింగరేణి సంస్థ పూర్తి మద్దతు
### - సింగరేణి ఏరియా పిఎం శ్యాంసుందర్

సింగరేణి సంస్థ ప్రమాదాల నివారణ కోసం పోలీసు వారికి ఎల్లవేళలా సహాయం చేస్తుందని, రోడ్డు భద్రత కోసం తమవంతు ప్రయత్నం చేస్తామని సింగరేణి ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ తెలిపారు.

### ఆర్థిక సహాయం

సిఐ శశిధర్ రెడ్డి, రోడ్డు భద్రత కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో యాపల్ ఏరియాకు చెందిన రెండు రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు డిసిపి భాస్కర్ చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు.

### రోడ్డు భద్రత కమిటీ ఏర్పాటు

యాపల్ ఏరియా అంగడి బజార్ కు చెందిన స్థానిక ప్రజలలో కొందరిని ఎంపిక చేసి, వారిచే రోడ్డు భద్రత కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సభ్యులు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఇంతటి ఉపయోగకరమైన అవగాహన కార్యక్రమం నిర్వహించినందుకు స్థానిక ప్రజలు పోలీస్ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రోడ్డు భద్రత కోసం తాము కూడా నిబద్ధతతో ఉంటామని స్థానిక ప్రజలు పోలీసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ శశిధర్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంజిత్, పట్టణ ఎస్ఐ శివనీతి రాజశేఖర్, స్థానిక నాయకులు వనం నర్సయ్య, ఎండి అబ్బాస్, జాతీయ రహదారి అధికారులు, మున్సిపాలిటీ అధికారులు, రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న వ్యక్తి రిమాండ్

**చింతలమానేపల్లి, నవంబర్ 1, సూర్య మేజర్ న్యూస్:** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, కాగజ్ నగర్ డీ ఎస్పీ వహీదుద్దీన్ ల ఆదేశాల మేరకు గంజాయి అమ్మకాలు, సాగు పై గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా శనివారం ఉదయం రాన్వెల్లి కి చెందిన దుర్గం చిరంజీవి తండ్రి లింగయ్య, 40 సం.లు అతన్ని అరెస్ట్ చేసి అతని వద్దనుండి 200 గ్రా. ల గంజాయి ను స్వాధీనం చేసుకొని, న్యాయ స్థానం ఎదుట ప్రవేశ పెట్టగా, న్యాయ మూర్తి రిమాండ్ విధించడం జరిగింది. అతడు సులువుగా డబ్బు సంపాదించాలని గంజాయిను మహారాష్ట్ర నుండి తక్కువ ధరకు తీసుకొని వచ్చి, ఇక్కడ కూలీలకు, విద్యార్థులకు, యువకులకు ఎక్కువ ధరకు అమ్ముతున్నాడు. మారకద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి అమ్మకం, సరఫరా పై ఉక్కుపాదం మోపుతున్నామని, ఎవరైనా దీనికి సంబంధించి సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సిఐబీ. సంతోష్ కుమార్ కౌటాల తెలిపారు.వీరితో పాటు చింతలమానేపల్లి ఎస్ఐ ఇస్లావత్ నరేష్, సిబ్బంది ఉన్నారు.



# సదరం శిబిరాన్ని పారదర్శకంగా నిర్వహించాలి
## - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య

**మంచిర్యాల,నవంబర్ 1,సూర్య మజర్ న్యూస్ :**

దివ్యాంగుల నూతన ధ్రువపత్రాలు, పునరుద్ధరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న సదరం



శిబిరాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, ఆర్. ఎం. ఓ. డా. సుధీర్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 1,3,4,6,7,10,11,12,13,14 తేదీలలో లోకో మోటార్/ఆర్థో,17,18 తేదీలలో వినికిడి లోపం సంబంధించి ప్రతిరోజు 75 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గతంలో మీ- సేవ కేంద్రాలలో అక్టోబర్ 20వ తేదీ వరకు నూతనంగా నమోదు చేసుకున్న లోకో మోటార్/ఆర్థో, వినికిడి లోపం అభ్యర్థులు సంబంధిత పత్రాలతో సకాలంలో హాజరు కావాలని తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం బదిలీలలో శిబిరాలను నిర్వహించాలని, క్యాంపు నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. అర్హులైన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డా.రాజేష్,డి.పి.ఎం.అన్నాజీ,ఎ.పి.ఎం.రాజ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్.

**పెంబి,సూర్య మేజర్ న్యూస్ :** పెంబి మండలంలోని నాగపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్‌తో




కలిసి ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.అంతకుముందు సమీపంలో గల ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మంచి విద్యను అందించాలని తెలిపారు. విద్యతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని చెప్పారు. విద్యార్థులతో కథలు చదివిపించి, లెక్కలను చేయించారు.పూర్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. అంగన్వాడిలో చిన్నారులకు అన్ని వసతులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విజయ్యకు నివాళులు

**సిరికొండ, నవంబర్ 1 సూర్య మేజర్ న్యూస్**


తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి ఎర్రోళ్ల విజయ్య ఇటీవల మృతిచెందారు. శనివారం హైదరాబాద్‌లోని వారి నివాసానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుంరం ఈశ్వరి బాయి వెళ్లారు. విజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వారు, అనంతరం ఎర్రోళ్ల శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి సాంత్వన తెలిపారు. కార్యక్రమంలో సర్పే సోంబాయి, పెందుర్ లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# ఏఐటీయుసి నాయకుల చొరవతో చెట్ల పొదలు తొలగింపు

**మందమర్రి, నవంబర్ 1, సూర్య మేజర్ న్యూస్.**

ఏఐటియుసి నాయకుల చొరవతో స్థానిక సిఈఆర్ క్లబ్ సమీపంలోని నాగార్జున కాలని, 132 కెవి సబ్ స్టేషన్ ముందర ఉన్న టి టైప్ కాలనీలలో పేరుకు పోయిన చెట్ల పొదలను జేసీబీతో తొలగించి ప్రాంతాన్ని చదును చేసి కాలని వాసులకు విష సర్పాల బెడద నుండి కాస్త ఉపశమనం కల్పించారు. శనివారం సింగరేణి వర్క్ షాప్, సివిల్ అధికారులు సిబ్బందితో కలిసి చదును పనులను చేపట్టారు. సబ్ స్టేషన్ ను అనుకొని నాగార్జున కాలనీ ఉండగా సబ్ స్టేషన్ ఆవరణ మొత్తం చిట్టడవిని తలపించేలా ఉండటం దీనికి తోడు ఇటీవల కురిసిన వర్షాలతో విష సర్పాలు స్వైర విహారం చేస్తున్నాయని, కాలనీలోని కార్మిక గృహాల్లోకి కొండచిలువలు, రక్తపింజర, కట్లపాములు వస్తుండటంతో కార్మికులు వారి కుటుంబ సభ్యులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని కాలం వెళ్లదీయాల్సి వస్తుందని, తమ గోడును గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి నాయకులు సలేంద్ర సత్యనారాయణ, భీమనాదుని సుదర్శన్ ల దృష్టికి తీసుకెళ్లగా వారు ఏరియా జిఎం రాధాకృష్ణ కు సమస్యను తెలుపగా, స్పందించిన జిఎం ఏరియా వర్క్ షాప్ డివై జిఎం ధూప్ సింగ్, సివిల్ ఇంజనీర్ రాము లకు సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఎలక్ట్రికల్, సివిల్ సూపర్వైజర్ లతో మాట్లాడి విష సర్పాలు కార్మిక కాలనీ లోకి రాకుండా చూడాలని కోరడంతో స్పందించిన అధికారులు సబ్ స్టేషన్ ఆవరణతో పాటు కాలనీకి అనుకొని ఉన్న చిట్టడవిని, 8 పోల్ టవర్ సబ్ స్టేషన్ పక్కనున్న పుట్టలతో కూడిన పొదలను చదును చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఏఐటియుసి నాయకులకు, సింగరేణి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, తోట వెంకట స్వామి, ఎగ్గేటి రాజేశ్వరరావు, సివిల్ సూపర్వైజర్ హరీష్ వర్క్ షాప్ సిబ్బంది పాల్గొన్నారు.





ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు

# మెరుగైన విద్య అందుతుంది

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో గల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఆస్ట్రోనామీ ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి ఆమె పాల్గొన్నారు.ముందుగా ఎమ్మెల్యేతో కలిసి ఆస్ట్రోనామీ ల్యాబ్ ను, రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ల్యాబ్ లో గల వస్తువులను పరిశీలించారు.




అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే విద్యార్థులందరికీ మంచి విద్య అందుతుందని అన్నారు. మస్కాపూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల పరీక్ష ఫలితాలతో పాటు, అన్ని రంగాలలో ముందు నిలవడం సంతోషకరమైన విషయమని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించేలా జిల్లాలో పలు పాఠశాలల్లో ఆస్ట్రానమీ ల్యాబ్ లను ప్రారంభించామని అన్నారు. ఈ ల్యాబ్ ల ద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల పరిజ్ఞానం పెరుగుతుందని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులను గమనించి, వారి పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో మరింత మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఆ దిశగా సన్నద్ధం చేయాలని వివరించారు. పాఠశాలలో ఆస్ట్రోనామీ ల్యాబ్ ప్రారంభించడంతోపాటు, కంప్యూటర్ ల్యాబ్, అటల్ థింకర్ ల్యాబ్, ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. బాలశక్తి కార్యక్రమం లో భాగంగా విద్యార్థుల్లో ఆరోగ్య సమస్యలు అధిగమించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, సామాజిక పరిజ్ఞానం పెంపొందించేలా వినూత్న కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.



## ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## - ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఇందుకుగాను అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం కింద మౌలిక




సదుపాయాల కల్పన చేపట్టడం జరిగిందని వివరించారు. గత రెండేళ్లలో మస్కాపూర్ పాఠశాలను ఎంతో అభివృద్ధి చేశామని, అదనపు తరగతి గదుల నిర్మాణంతోపాటు మౌలిక సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. మంచి ఫలితాలు సాధించేలా విశేష కృషి చేస్తున్న పాఠశాల విద్యార్థులకు, సిబ్బందికి ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానంలో



నిలవాలని తెలిపారు. ఇటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఐఐటి మద్రాస్ వారిచే 10 విభాగాల్లో 35 మంది విద్యార్థులు పాలుపంచుకొని, ఉత్తమ ప్రతిభ కనబర్చిన 31 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. పీఎం శ్రీ కింద మంజూరైన 50 వేల రూపాయలతో సమకూర్చిన ఆట వస్తువుల కిట్లను పంపిణీ చేశారు. పలువురు విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో డీఈవో భోజన్న, తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో రమాకాంత్, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సోయా కొనుగోళ్లపై రైతులు ఆందోళన చెందవద్దు

## -సోయా పంటను ప్రభుత్వం నిర్ణయించిన తేమ శాతం ప్రకారం కొనుగోలు చేస్తాము

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి నవంబర్ 1, సూర్య మేజర్ న్యూస్.**




సోయా పంటను ప్రభుత్వం నిర్ణయించిన తేమ శాతం ప్రకారం కొనుగోలు చేస్తామని, రైతులు ఆ ప్రమాణాలకు అనుగుణంగా పంటను మార్కెట్ యార్డుకు తీసుకురావాలని సూచించారు.మండల స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు టోకెన్లు జారీ చేస్తున్నారని, ఆ టోకెన్ల ప్రకారం నిర్ణయించిన తేదీల్లోనే రైతులు తమ పంటను తీసుకురావాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా, పారదర్శకంగా జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని సోయా పంటను మొత్తంగా కొనుగోలు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. పంట కొనుగోళ్లపై తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.

# ప్రతి రంగంలో ముందంజలో ఉండాలి

## - పాఠశాలల్లో వసతుల లేమీపై ఆవేదన - సమస్యల పరిష్కారానికి కృషి - ఆదివాసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు పెందూర్ మహేందర్

**సిరికొండ, నవంబర్ 1 సూర్య మేజర్ న్యూస్**

ఆదివాసీ విద్యార్థులు చదువులోనే కాకుండా ప్రతి రంగంలో ముందంజలో ఉండాలని సిరికొండ మండల ఆదివాసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు పెందూర్ మహేందర్ అన్నారు. శనివారం ఆయన లక్ష్మీపూర్, బోరింగ్‌గూడ, సాత్‌మెరి




గ్రామాల ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. పలు పాఠశాలల్లో భవనాల కొరత, తాగునీటి సమస్య, మరుగుదొడ్లు లేకపోవడం వంటి సమస్యలను గుర్తించారు. ఈ అంశాలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడమే తమ సంఘం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.విద్యతోనే జీవితం మారుతుంది, అవకాశాలు మన గ్రామాలకూ రావాలంటే మనం ముందుకు రావాలని ఆయన విద్యార్థులకు తెలిపారు.

## ఆత్మహత్యకు పాల్పడిన తల్లి కూతుర్ల కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**జన్నారం, నవంబర్ 01, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం రెండ్లగూడలో ఇటీవల వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన తల్లి కూతుళ్లు స్రవంతి, దేవిశ్రీ ల కుటుంబాన్ని శనివారం సాయంత్రం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పరామర్శించారు. మంచిర్యాల జిల్లా గుడిపేటలో ఏఆర్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న చెట్పెల్లి శ్రవణ్ కుమార్ భార్య సుగంధ, చిన్న కూతురు దేవిశ్రీ లు ఇంటి పక్కన ఉన్న వ్యవసాయ బావిలో పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జన్నారంలో కలకలం రేపిన విషయం విధితమే. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్ రెండ్లగూడ లోని చెట్పల్లి గంగయ్య లక్ష్మి ఇంటికి వెళ్లి జరిగిన సంఘటనను అడిగి తెలుసుకున్నారు. తల్లి కూతుళ్లు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, పొనకల్ సింగిల్ విండో చైర్మన్ అల్లం రవి, ముత్యం సతీష్, అల్లం వెంకట్రాజాం, నందు నాయక్ తదితరులున్నారు.

## పిల్లర్ల గుంతలో పడి చిన్నారి మృతి

**పెంబి,నవంబర్ 01,సూర్య మేజర్ న్యూస్:**

ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం తీసిన పిల్లర్ గుంతలో పడి అభం శుభం తెలియని చిన్నారి మృతి చెందిన ఘటన శనివారం పెంబి మండలంలోని వేణు నాగర్ గ్రామంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వేణునగర్ గ్రామానికి చెందిన ఆత్రం రేణుక, రాములు అనే దంపతుల కూతురు పుష్ప (5) సోమవారం సాయంత్రం 3 ఆడుకుంటూ ఇంటి ఇంటి నిర్మాణం కోసం తీసిన గుంతలో పడిందని, అప్పటికే ఆ గుంతలో నీరు ఉండటంతో అందుబాటులో ఎవరు లేక చనిపోయిందని తెలిపారు.అల్లారు ముద్దుగా పెంచుకున్న కుమార్తే ఆకస్మిక మరణంతో ఆమె తల్లి తండ్రులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.